# కాన్వాయ్‌లు లేవు.. సైరన్లు లేవు!



**దిశ, డైనమిక్ బ్యూరో:**

రాజకీయ నాయకులు అంటేనే కాన్వాయ్‌లు, సైరన్లు, సెక్యూరిటీ హడావుడి గుర్తొస్తాయి. కానీ తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు మాత్రం వీటన్నింటికీ భిన్నంగా, అత్యంత సాదాసీదాగా మెట్రో రైలులో ప్రయాణించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇవాళ నగరంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆయన మెట్రో మార్గాన్ని ఎంచుకున్నారు. ఎర్రమంజిల్ స్టేషన్‌కు చేరుకున్న మంత్రి ఎటువంటి ప్రోటోకాల్ హడావుడి లేకుండా స్వయంగా క్యూలో నిలబడి టికెట్ తీసుకున్నారు. అక్కడి నుంచి మియాపూర్ వరకు ప్రయాణించారు. రైలులో రద్దీ ఎక్కువగా ఉండటంతో, మంత్రి అన్న అహంకారం చూపకుండా తోటి ప్రయాణికులతో కలిసి నిలబడే ప్రయాణాన్ని కొనసాగించారు. కాగా గతేడాది ఆగస్టులోనూ మంత్రి ఎల్బీ నగర్ నుంచి కేపీహెచ్‌బీ వరకు మెట్రోలో ప్రయాణం చేసి అందరిని ఆశ్చర్యపరిచారు.

## నేడు వనపర్తికి హరీశ్‌రావు

**పర్యటనకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్**


**దిశ, డైనమిక్ బ్యూరో:**

బీఆర్ఎస్ కీలక నేత హరీశ్‌రావు వనపర్తి పర్యటనకు హైకోర్టు అనుమతి మంజూరుచేసింది. ఈ పర్యటనకు అనుమతి నిరాకరిస్తూ ఎస్పీ ఇచ్చిన ఆదేశాలను కోర్టు కొట్టివేసింది. ఈనెల 9న హరీశ్ రావు సభ నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసింది. వనపర్తి జిల్లాలోని గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి వ్యతిరేకంగా కొంత కాలంగా రైతులు ఆందోళనలు చేస్తున్నారు. నిర్వాసిత రైతులకు సంఘీభావం తెలిపేందుకు వనపర్తి వెళ్లాలని నిర్ణయించుకుని అనుమతులు తీసుకున్నారు.

# బెనిఫిట్స్ ఇప్పిస్తాం



- రిటైర్డ్ ఎంప్లాయీస్‌కు అడ్వకేట్స్ ఆఫర్
- ఇళ్లకు వెళ్లిమరీ కేసు వేయండంటూ సూచన
- రోజుకు పాతికకు పైగా కేసులు నమోదు



**దిశ, తెలంగాణ బ్యూరో :**

రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇప్పిస్తామంటూ పలువురు న్యాయవాదులు విశ్రాంత ఉద్యోగులకు ఆఫర్లు ఇస్తున్నారు. అడ్రస్‌లు కనుక్కుని ఇంటికి వెళ్లి కేసులు వేయాలంటూ నచ్చచెప్తున్నారు. కేసు వేసిన రెండునెలలలోపు బెనిఫిట్స్ చేతికి అందుతాయని ఆశ చూపుతున్నారు. దీంతో కోర్టులో కేసులు వేసేందుకు పెన్షనర్లు ముందుకు వస్తున్నట్లు తెలుస్తున్నది. ఎందుకంటే నిధుల కొరత కారణంగా ప్రభుత్వం నుంచి అందాల్సిన బెనిఫిట్స్ ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఈ మధ్య కోర్టులో కేసులు వేసిన 2,460 మందికి బెనిఫిట్స్ రిలీజ్ చేయడంతో మిగతా విశ్రాంతి ఉద్యోగులు సైతం ఆవైపే మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది.

### ఇప్పుడు కేసుకు రూ. 25 వేలే..

నిధుల కొరత కారణంగా రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్‌ను ప్రభుత్వం సకాలంలో చెల్లించలేకపోతున్నది. దీంతో టోకన్లు జారీ చేసిన ఏడాది తరువాత కూడా నిధులు జమ కావడం లేదు. ఈ క్రమంలో విసిగిపోయిన కొందరు పెన్షనర్లు తమకు హక్కుగా రావాల్సిన బెనిఫిట్స్ ప్రభుత్వం ఇవ్వట్లేదని కేసులు వేసేందుకు న్యాయవాదుల వద్దకు వెళ్తే ఒక్కో కేసుకు రూ. 2 లక్షలకు పైగా ఫీజు తీసుకుని దాఖలు చేసినట్లు తెలిసింది. కొందరు న్యాయవాదులైతే సర్కారు నుంచి అందాల్సిన బెనిఫిట్ మొత్తంలో 3 శాతం ఫీజు ఇవ్వాలని డిమాండ్ పెట్టినట్లు ప్రచారం జరిగింది. న్యాయవాదులు అడిగినంత సొమ్మును చెల్లించి పెన్షనర్లు కేసులు వేశారు. అయితే తాజాగా హైకోర్టు ఆదేశాలతో ఒకేసారి 2,460 మందికి బెనిఫిట్స్ అందాయి. దీంతో కొత్తగా వేసే కేసుల విచారణకు పెద్ద సమయం కూడా అవసరం ఉండదని పాత కేసు తీర్పు ఆధారంగా రెండు మూడు నెలల్లోనే తుది తీర్పు వస్తుందని న్యాయవాదులు విశ్రాంత ఉద్యోగులను ఒప్పిస్తున్నట్లు తెలిసింది. అయితే ఫీజు కూడా పాతిక వేలు ఇస్తే చాలని, ఐదారుగురు కలిసి వస్తే మరింత ఫీజు తగ్గుతుందని చెప్పడంతో బాధితులు మొగ్గుచూపుతున్నట్లు సమాచారం.

### ఇటీవలే రూ.751 కోట్లు రిలీజ్..

పదవీ విరమణ చేసిన ఏడాది దాటినా తమకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ప్రభుత్వం నుంచి రాకపోవడంతో 2,640 మంది ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన కోర్టు పిటిషనర్లకు నిధులు మంజూరు చేయాలని ఏడాది క్రితం ఆదేశించింది. కానీ కోర్టు ఆదేశాలను ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ పాటించకపోవడంతో పిటిషనర్లు కోర్టు ధిక్కరణ కేసు వేశారు. కేసును గత నెల 24న విచారించిన న్యాయస్థానం ఫైనాన్స్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియాను వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించింది. ఆన్‌లైన్‌లో విచారణకు అటెండ్ అయిన సుల్తానియా వివరణను విన్న కోర్టు ఎప్పటిలోగా రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లిస్తారని ప్రశ్నించగా నాలుగు వారాల్లో (ఏప్రిల్ 9లోపు) చెల్లిస్తామని తెలిపారు. కోర్టుకు ఇచ్చిన హామీమేరకు రెండురోజుల క్రితమే సుమారు రూ. 750కోట్లను ప్రభుత్వం రిలీజ్ చేసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఒక్కో రోజు కోర్టులో పాతిక వరకు కేసులు నమోదు అవుతున్నట్లు ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

**ప్రతినెల 500 మంది రిటైర్‌మెంట్..**

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 8 వేల మంది విశ్రాంత ఉద్యోగులు బెనిఫిట్స్ కోసం ఎదురుచూస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల్లో టాక్ నడుస్తోంది. దీనికితోడు ప్రతి నెల దాదాపు 500 మంది రిటైర్ అవుతున్నారు. ఒక్కొక్క ఉద్యోగికి సగటును రూ. కోటి వరకు చెల్లించాల్సి ఉంటుంది. కాని ప్రభుత్వం ప్రతినెల కేవలం రూ.700 కోట్లు మాత్రమే కేటాయిస్తున్నది. దీంతో లబ్ధిదారుల సంఖ్య ప్రతినెలా పెరుగుతోంది. ఒకనెలలో రెండు మూడు వేల కోట్లు రిలీజ్ చేస్తే, ప్రభుత్వంపై ఒత్తిడి తగ్గిపోతుందని రిటైర్డ్ ఉద్యోగుల్లో సైతం ప్రభుత్వంపై పాజిటివ్ ఒపీనియన్ ఏర్పడుతుందని చర్చ ఉద్యోగ వర్గాల్లో వినిపిస్తోంది.

# అక్రమ ఇంజెక్షన్ల దందా



**ఇద్దరు నిందితులు అరెస్ట్**

**దిశ, చంపాపేట :**

హైదరాబాద్‌లో అక్రమంగా వైద్య ఇంజెక్షన్లు విక్రయిస్తున్నవారిపై ఛాదర్‌ఘాట్ పోలీసులు చర్యలు చేపట్టారు. ఓల్డ్ మలక్‌పేట్ పరిధిలో వాహన తనిఖీల సమయంలో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని వారి నుంచి నిషేధిత ఇంజెక్షన్లు, సిరింజీలు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం వాహెద్‌నగర్ వాటర్ ట్యాంక్ సమీపంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా యాక్టివాపై అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని గమనించి తనిఖీ చేయగా.. వారి వద్ద 7 మెఫెంటర్మిన్ సల్ఫేట్ ఇంజెక్షన్లు, 5 సిరింజీలు అలాగే ఓ కత్తి లభించాయి. వారిని విచారించగా.. ఇంజెక్షన్లను మరో వ్యక్తి నుంచి సేకరించి అధిక ధరలకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తేలింది. దీంతో ఇద్దరిని అరెస్ట్ చేయగా, ప్రధాన నిందితుడి కోసం ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి.


**IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE RANGA REDDY DISTICT COURTS AT LB NAGAR, HYDERABAD**
**IA No: 315 of 2026**
**In**
**ASSR No: 990 of 2026**

**Between:**
Jella Mallesh & Another ...Petitioners/Appellants
**AND**
M. Amaravathi & Others ...Respondents/Plaintiff/ D. No.1 & 2

**NOTICE**

To
Respondent No.2) Peeroju Lalithamma, W/o. P. Satyanarayana, Aged about 60 years, Occ: House Wife, R/o. H.No. 11-9-57, Lakshminagar, Opp: CMPF Office, Saroornagar, RR District.

Whereas the above named petitioners filed the above mentioned IA to grant leave to the petitioners to file the appeal against the judgement and decree dated 05-12-2025 passed in OS No. 272 of 2018 and the case is posted on **24-4-2026** for your appearance. Take notice of the same and be present on the date of appearance i.e. on **24-4-2026** at 10.30 A.M. before the above mentioned Court in person or through your counsel failing which the matter will be heard and decided exparte.

**(By the Order of the Court)**
**K. Ramesh Reddy**
**M. Ramakrishna**
**G Mounika**
**D Ravi**
**Advocates for Petitioners**
Flat No.102, Plot No.260
Road No.2, Doctors Colony,
Saroornagar, Hyderabad
**Cell No. 9848252023**

**IN THE COURT OF THE HON'BLE III ADDL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT:: L.B.NAGAR**
**E.P.No. 74 OF 2025**

**Between:**
**Vasa Swapna & others** .....D.Hrs
**AND**
**M.Venugopal** ...J.Dr.

To,
**Sri. M.Venugopal,** S/o. M.Venkateswarlu, Aged about 61 years, Occ: Business, R/o. H.No.14-3-133, Goshamahal, Nampally, Hyderabad, Telangana State- 500012

You are hereby informed that the D.Hr., has filed the above E.P., against you, seeking for the relief of implementation of Decree & Judgment dated 29.07.2025 passed in O.S.No.119/2025 on the file of the Hon'ble III Addl. Senior Civil Judge, Ranga Reddy District at L.B.Nagar i.e., even after passing the Decree & Judgment by the said Hon'ble Court by directing you (i.e., J.Dr.,) to execute a regular registered sale deed in favour of the D.Hr., in respect of the 'Suit Schedule Property' within two months from the date of Decree, you (i.e., J.Dr.,) are willfully disobeying the orders of this Hon'ble Court. In view of the Decree passed by the said Hon'ble Court, the D.Hr., prayed that the Hon'ble court may be pleased to execute a regular registered sale deed in favour of the D.Hr., herein pertaining to the E.P./Suit Schedule Property mentioned below.

**E.P./Suit Schedule Property**

All that a house site/Plot No.22 admeasuring 267 Sq.Yards or 223.24 Sq.Mts., in Sy.Nos. 175, 176, 179, 180, 181 & 182, situated at Sahebnagar Kalan village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, bounded by: East: Plot No.23; West: 25' ft. wide Road; North: Plot No.21 & South: 30' Ft. wide Road

The E.P. Notices were also sent to you to the above said address several times in the above E.P., from the above said Hon'ble Court, but they could not be served on you. Hence, you are hereby informed that the above E.P., is stood posted to 22.04.2026 for your appearance either personally or through your counsel and as such you are hereby intimated to appear before the above said court at 10.30a.m., on 22.04.2026, without fail. If you don't attend the case on that date, the said E.P., will be decided in your absence. Hence this Notice.

**By order of the Court**
**(GAJJALA VENKATA REDDY)**
**P.PAVAN KUMAR**
**ADVOCATES**
**Chamber of Lawyers' Collective**
**Plot No.272, H.No.11-13-1055, Road No.10, VASAVI Colony, Kothapet, Hyd.-500102**
**Email: gajjalavr@gmail.com**
**Mobile: 9989286688**
**ATS20250003898**


# బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదు

- బీజేపీ రాజ్యసభ ఎంపీ కె.లక్ష్మణ్



**దిశ, తెలంగాణ బ్యూరో:**

దేశంలో జరిగే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తేలేదని క్లారిటీ ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీకి అనుకూలంగా ఉన్నా రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం ఆయన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఊహించలేదన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ మెజార్టీ సీట్లు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హెట్ స్పీచ్ బిల్లును పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని, ముస్లింలను రెచ్చగొట్టే వ్యాఖ్యలపై ఆయన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నిలబడటం అంతా సులభం కాదన్నారు. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలను కేసీఆర్‌అధికారంలో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు.

### ఖర్గే వ్యాఖ్యలు సరికాదు

ఆర్ఎస్ఎస్‌నిషేధించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పిలుపు రాజకీయ ప్రేరేపితమని బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్‌అన్నారు. ఆ సంస్థను విషసర్పంగా సంబోధిస్తూ అభ్యంతరకరమైన భాషను వాడారని విమర్శించారు. ఒక జాతీయ పార్టీ అధ్యక్షుడి నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు.

# అరోరా వర్సిటీలో ఉద్రిక్తత

- విద్యార్థినులకు అసభ్యకర సందేశాలు
- డీన్ సహా ముగ్గురి సస్పెన్షన్

**దిశ, మేడిపల్లి :**

మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పర్వతాపూర్‌లోని అరోరా యూనివర్సిటీలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. ఈ వ్యవహారంలో డీన్‌తోపాటు అడ్మినిస్ట్రేషన్‌కు చెందిన ఇద్దరు సిబ్బందిని యాజమాన్యం సస్పెండ్ చేసింది. వివరాల్లోకి వెళ్తే.. ఎంబీఏ మొదటి సంవత్సరంలో కొత్తగా చేరిన పలువురు విద్యార్థినులకు డీన్, మరో ఇద్దరు సిబ్బంది అసభ్యకర సందేశాలు పంపుతున్నట్లు ఆరోపణలు వచ్చాయి. విషయం తెలిసిన తోటి విద్యార్థులు ఆగ్రహంతో డీన్, సిబ్బందిపై దాడి చేసినట్లు సమాచారం. దాడి అనంతరం డీన్, సిబ్బంది మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. 'తప్పు చేసినవారిపై చర్యలు తీసుకోకుండా మాపై కేసులు పెడతారా?' అంటూ విద్యార్థులు యూనివర్సిటీ వద్ద ఆందోళనకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో యాజమాన్యం దాడి చేసిన విద్యార్థులపై కూడా చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది. ఇది తెలుసుకున్న విద్యార్థి సంఘాలు, స్థానిక కాంగ్రెస్ నాయకులు యూనివర్సిటీకి చేరుకుని అధికారులతో చర్చలు జరిపారు. విద్యార్థులపై చర్యలను ఉపసంహరించుకోవాలని, అసభ్యంగా ప్రవర్తించిన సిబ్బందిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దీంతో దిగొచ్చిన యూనివర్సిటీ యాజమాన్యం డీన్ సహా ముగ్గురు సిబ్బందిని సస్పెండ్ చేయడంతో పాటు విద్యార్థులపై చర్యలను ఉపసంహరించుకున్నది.





**గౌరవనీయ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ వారి సమక్షంలో త్రివేణి కాంప్లెక్స్ : అబిడ్స్ : హైదరాబాద్ వద్ద**

**S.A.No. 529 OF 2023**

దిగువ వారి మధ్య :
వినోదిని నటరాజన్ & ఇతరులు ...అప్పీలుదారులు/థర్డ్ పార్టీస్
మరియు
మెస్సర్స్ ధనలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్ మరియు ఇతరులు ...ప్రతివాదులు

దిగువ వారికి,
3. యర్రం రాజశేఖర్ రెడ్డి, తండ్రి శ్రీ. రామి రెడ్డి యర్రం, వయస్సు సుమారు: 48 సం॥, వృత్తి: వ్యాపారం, నివాసం: ప్లాట్ నెం. 115పి, అయ్యప్ప సొసైటీ, సి.జి.ఆర్. ఇంటర్నేషనల్ స్కూల్ సమీపంలో, మాదాపూర్, రంగారెడ్డి జిల్లా- 81.

పైన పేర్కొన్న S.A. మీ హాజరు కొరకు 30-04-2024న పోస్ట్ చేయబడి, 24-03-2026న జారీ చేయబడినదని గమనించగలరు. అందువలన మీరు స్వయంగా గానీ లేదా మీ న్యాయవాది ద్వారా గానీ హాజరు కావల్సిందిగా కోరబడుతున్నారు. విఫలమైనచో, మీ గైర్హాజరీలోనే సదరు విషయంపై నిర్ణయం తీసుకోబడును.

పిటిషనర్ తరఫున న్యాయవాది
మెస్సర్స్ శరద్ సంఘీ & అసోసియేట్స్,
అడ్వకేట్స్,
ఇ-మెయిల్:- sanghisharad@gmail.com
హైదరాబాద్, తేది: 01-04-2026



**తెలంగాణ ప్రభుత్వం**
**పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం**
**జిల్లా పంచాయతీ ఇంజినీర్ వారి కార్యాలయం**
**పిఐయు డివిజన్ వికారాబాద్**

**Short Tender Notice No. T1/1 – 5 /2026-27,** **Date:08.04.2026.**

పనుల సంఖ్య (5) వికారాబాద్ డివిజన్ పని, మొత్తం అంచనా వ్యయం రూ.25.50 లక్షలు. జారీ చేయబడిన షెడ్యూళ్ళు ప్రారంభ తేదీ 08.04.2026 నుండి ముగింపు తేదీ 16.04.2026 – మ. 3.00 గంటల వరకు. తదుపరి వివరములను జిల్లా పంచాయతీ రాజ్ పిఐయు డివిజన్ వికారాబాద్ వారి నుండి పొందవచ్చును. ఇ-మెయిల్: eeprvkb@yahoo.co.in. కాంటాక్ట్ నెం. 9177539599

సం/- జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్, పి.ఐ.యు.డివిజన్ వికారాబాద్

DIPR RO No. 319-PP/CL/ADVT/1/2026-27, Dt: 08-04-2026

**తెలంగాణ ప్రభుత్వం**
**పురపాలక సంఘ కార్యాలయము తాండూరు :: వికారాబాద్ జిల్లా**

**NIT.No. E1/Tenders/08/2026** ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు (రీకాల్) తేది: **08.04.2026**

పనిపేరు: అభివృద్ధి పనులు మరియు మౌళిక వసతులు (3) నెం.లు అంచనా మొత్తం రూ.50.00 లక్షలు, బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది & సమయం: 09.04.2026, ఉదయం.11:00 గంటలకు, బిడ్ల స్వీకరణకు చివరి తేది & సమయం: 13.04.2026 సాయంత్రం 4:00 గంటలకు. తదుపరి వివరాల కోసం అధికారి పేరు చిరునామా, తాండూరు పురపాలక సంఘం, శ్రీ.పి.మధుసుధన్ రెడ్డి, కమీషనర్, మొబైల్ నెం. 9849905909, శ్రీ.మణిపాల్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్, మొబైల్ నెం. 9701362735 మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ http://tender.telangana.gov.inలో చూడవచ్చును.

సం/- కమీషనర్, పురపాలక సంఘం తాండూరు

DIPR RO No. 301-PP/CL/ADVT/1/2026-27, Dt: 08-04-2026


# విజిలెన్స్ తనిఖీలు

**వివరాలు వెల్లడించకపోవడంపై అనుమానాలు!**



**దిశ, ఇబ్రహీంపట్నం :**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బుధవారం ఉదయం కార్యాలయానికి చేరుకున్న బృందం సాయంత్రం వరకు సోదాలు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్లలోని డేటా, కీలక ఫైళ్లను, వివిధ పథకాల అమలు, నిధుల వినియోగానికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యాలయంలోని అధికారులకు సంబంధించి బయోమెట్రిక్ యంత్రాల ద్వారా సిబ్బంది హాజరు పట్టికను విశ్లేషించారు. అయితే కార్యాలయంలో ఉన్నతాధికారులు అందుబాటులో లేకపోవడంతో కిందిస్థాయి సిబ్బందిని విచారించారు. అయితే వివరాలు వెల్లడించేందుకు నిరాకరించారు. సమాచారం తెలపకపోవడంపై స్థానికంగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.


**దిశ DISHA ..towards truth**

**దిశ దినపత్రికలో ప్రకటనలను ఇవ్వదలిచిన వారు సంప్రదించండి**

వివాహ, జన్మదిన, పదవీ విరమణ, శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి, మొదలగు

79958 66670
marketing@dishadaily.com


# అక్రమ కాలేజీలపై కొరడా

- అనుమతుల్లేని 'ఆదిత్య', 'అరా' కాలేజీలు
- ఉన్నత విద్యామండలి చర్యలు

**దిశ, తెలంగాణ బ్యూరో:**

రాష్ట్రంలో నిబంధనలను తుంగలో తొక్కి అనుమతులు లేకుండా దర్జాగా వెలుస్తున్న ప్రైవేట్ కాలేజీలపై ఉన్నత విద్యామండలి దృష్టి సారించింది. ఈ నెల 1న 'అఫ్లియేషన్ అక్కర్లేదా', 6న 'అనుమతి లేని ఆదిత్య' శీర్షికన 'దిశ'లో వెలువడిన వరుస కథనాలకు స్పందించింది. హైదరాబాద్‌లో కొత్తగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటిస్తున్న 'ఆదిత్య డిగ్రీ కళాశాలలు', 'ఆదిత్య బిజినెస్ స్కూల్స్' సంస్థలకు ఎలాంటి అనుమతులు లేవని స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఆదిత్య విద్యా సంస్థలు హైదరాబాద్ వ్యాప్తంగా పలు డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రచారం చేస్తున్నాయని, ఆదిత్య డిగ్రీ అడ్మిషన్ టెస్ట్(ఏడీఏటీ) పేరుతో ప్రవేశాలు కల్పిస్తూ ఫ్యాకల్టీ నియామకాలు చేపడుతున్నాయని ఉన్నత విద్యామండలి దృష్టికి వచ్చింది. దీనిపై విద్యార్థి సంఘాలు, ప్రజల నుంచి పలు ఫిర్యాదులు అందాయి. 2026-27 విద్యా సంవత్సరానికి ఈ సంస్థలకు సంబంధించి ఉస్మానియా యూనివర్శిటీ ఎలాంటి అనుబంధ ప్రక్రియను ప్రారంభించలేదు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన కాలేజీల్లో ప్రవేశాలు కేవలం 'దోస్త్' పోర్టల్ ద్వారా జరిగేవి మాత్రమే చెల్లుబాటవుతాయని మండలి స్పష్టం చేసింది.

### అధికారుల అండదండలు

ముఖ్యంగా ఏపీకి చెందిన 'ఆదిత్య', 'అరా' కాలేజీల ఏర్పాటు వివాదాస్పదంగా మారింది. ప్రభుత్వ అనుమతులు లేకుండానే అడ్మిషన్ల దందాకు తెరలేపడంపై ఇతర కాలేజీల యాజమాన్యాలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నాయి. ఈ స్థాయిలో కాలేజీల ఏర్పాటు జరుగుతుండటం వెనక ఉన్నత విద్యాశాఖలోని కొందరు ఉన్నతాధికారుల హస్తం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ కాలేజీల ఏర్పాటుపై ఇతర ప్రైవేట్ యాజమాన్యాలు, విద్యార్థి సంఘాల నుంచి ఉన్నత విద్యామండలికి వరుసగా ఫిర్యాదులు అందాయి. ముఖ్యంగా ఆదిత్య డిగ్రీ కాలేజీలు, అరా డిగ్రీ కళాశాలలకు అనుమతులు లేవని పెద్దఎత్తున సీజేఎస్ సంస్థ సీఎంవోకు, ఉన్నత విద్యా మండలికి ఫిర్యాదు చేసింది. ఆయా కాలేజీలు ఎలాంటి గుర్తింపు పత్రాలు లేకుండానే విద్యార్థులను చేర్చుకుంటున్నాయని, ఇది భవిష్యత్ లో విద్యార్థుల కెరీర్‌ను దెబ్బతీస్తుందని ఫిర్యాదులో పేర్కొంది. విద్యార్థుల భవిష్యత్ తో చెలగాటమాడే కాలేజీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీజేఎస్ అధ్యక్షుడు మాసారం ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు.




ఆదిత్య డిగ్రీ కాలేజీ బ్రోచర్

**దిశ Effect**


**FORM NO.14 [See Regulation 33(2)]**

**OFFICE OF THE RECOVERY OFFICER - I/II**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 1)**
**3rd Floor, Triveni Complex, Abids, Hyderabad-500 001.**

**DEMAND NOTICE**

**NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.**

**RC/118/2024** **30-03-2026**

**Union Bank of India**
**Versus**
**MOHD. RAHEMATH PASHA**

To,
**(CD 1) Mohd. Rahemath Pasha, S/o. Lal Mohammed,** Proprietor of A.P. Glass Company, H.No. 5-3-964, 7(B) Block, N. S.Road, Hyderabad-500095, Telangana.
**Also At:**
H.No. 9-3-58/b/90, Plot No.90, Moti Darwaja, Ahmed Colony, Md. Line, Hyderabad-500095.
**(CD 2) Mohammed Khasim, S/o. Lal Mohammed,** H.No. 9-3-58/b/90, Plot No. 90, Moti Darwaja, Ahmed Colony, M. D. Line, Hyderabad-500095.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 1)** in **OA/12/2012** an amount of **Rs. 41,72,888.85 (Rupees Forty One Lakhs Seventy Two Thousands Eight Hundred Eighty Eight And Paise Eighty Five Only)** along with pendentellite and future interest (@ 12.00% Simple Interest Yearly w.e.f. **09/12/2011** till realization and costs of **Rs. 1,36,100/- ( Rupees One Lakh Thirty Six Thousands One Hundred Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).

**2.** You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

**3.** You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

**4.** You are hereby ordered to appear before the undersigned on **27/04/2026 at 10:30 a.m.** for further proceedings.

**5.** In addition to the sum aforesaid, you will also be liable to pay: (a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate/ execution proceedings. (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **30/03/2026.**

**Sd/- Recovery Officer,**
**Debts Recovery Tribunal, Hyderabad (DRT1)**



**దిశ DISHA CLASSIFIEDS**

**పేరు మార్పు**

నేను, కోరే యాదయ్య, తండ్రి పేరు కోరే నారయ్య, వృత్తి: వ్యాపారం (ప్రైవేట్ ఉద్యోగం), నివాసం: ఇంటి నెం. 7-100/1/4/A, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం.2, కుంట్లూరు గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా - 501505, తెలంగాణ రాష్ట్రం. అన్ని చెల్లుబాటు అయ్యే పత్రాలలో నా పేరు కోరేయాదయ్య అని పేర్కొనబడినదని ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను. అయితే, జ్యోతిష్య శాస్త్రం ప్రకారం నా పేరును కోరే యాదగిరి రావుగా మార్చుకోవాలని ఉద్దేశిస్తున్నాను. అందుకని, అన్ని ప్రయోజనాల కోసం నా కొత్త పేరును కోరే యాదయ్య నుండి కోరే యాదగిరి రావుగా మార్చాలని సంబంధిత అధికారులను ఇందు మూలంగా అభ్యర్థిస్తున్నాను.

**క్లాసిఫైడ్స్ ప్రకటనల కోసం సంప్రదించండి**
**79958 66670, 9000460094**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిములతో దిశ దిన పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు ఇట్టి ప్రకటనలకు సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయన్ని ముఖ్యంగా గమనించగలరు



**సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**सेन्ट्रल बैंक ऑफ़ इंडिया**
**Central Bank of India**
1911 से आपके लिए "केंद्रित" "CENTRAL" TO YOU SINCE 1911

**ఇ-వేలం అమ్మకపు నోటీసు**
**(SARFAESI చట్టం 2002 క్రింద)**
ప్రాంతీయ కార్యాలయం,
బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్, 500095. కాంటాక్ట్: 9390248401

**అనుబంధం-4-ఎ (రూల్ 8(6) లోని నిబంధనలను చూడుము)**
**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు ప్రకటన
ఇందుమూలంగా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా క్రింద వివరించిన స్థిరాస్తిని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా/కుదవ పెట్టగా, వాటిని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా లాంఛనప్రాయముగా స్వాధీనము చేసుకుని, రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల) నుండి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి రావల్సిన బకాయి మొత్తాన్ని వసూలు చేసుకొనుటకు తేది 20.04.2026న "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" "ఏది ఎలా ఉందో అలానే" మరియు "అక్కడ ఏది ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడును. వేలం వేయబడుతున్న ఆస్తి యొక్క రిజర్వు ధర మరియు బయానా (ఇఎండి) సంబంధిత ఆస్తుల వివరాలకు ఎదురుగా తెలుపబడి ఉన్నవి.

| క్ర. సం. | రుణగ్రహీతల / హామీదారుల / తనఖాదారుల పేరు మరియు బ్రాంచ్ యొక్క సంప్రదింపు వివరాలు | స్థిరాస్తుల వివరణ/ స్వాధీనత రకం | అధీకృత అధికారి పేరు & సంప్రదింపు నెం. | డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం | రిజర్వ్ ధర / 10% బయానా / పెంపుదల మొత్తం |
| --- | --- | --- | --- | --- | --- |
| 1 | శ్రీమతి ముల్బ్వార్ జాన్సీ జాన్ (దరఖాస్తుదారు) & శ్రీ జాన్ వెస్లీ (సహ-దరఖాస్తుదారు) (బ్రాంచ్: ఎ.ఎస్. రావు నగర్) శ్రీ ఎస్. విఘ్నేశ్వరన్ బ్రాంచ్ హెడ్, కాంటాక్ట్: 6304903712 | ఎస్ఆర్ఓ నారపల్లి క్రింద మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, పోచారం మున్సిపాలిటీ, నారపల్లి వద్ద ఉన్న సర్వే నెం.59లోని 1354.96 చ.అ.ల (గ్రౌండ్ ఫ్లోర్ 677.48 చ.అ.లు, మొదటి అంతస్తు 677.48 చ.అ.లు) ప్లింత్ ఏరియా కలిగిన 139 చ.గ.లు లేదా 116.2 చ.మీ.ల మొత్తం విస్తీర్ణంలో 125 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.26-బి, తూర్పు భాగము మరియు 14 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.26-బి పశ్చిమ భాగము (తూర్పు వైపు) పై నివాస గృహం యావదాస్తి. ఇంటి సరిహద్దులు: ఉత్తరం: 20" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.35-బి, తూర్పు: ప్లాట్ నెం.27-బి, పడమర: ప్లాట్ నెం.26-బి పశ్చిమ భాగం. (బ్యాంకు వద్ద లాంఛనప్రాయ స్వాధీనతలో ఉంది) | శ్రీ గగన్ మిశ్రా చీఫ్ మేనేజర్ కాంటాక్ట్: 6304903743 | 02.12.2024 ₹ 51,12,547.00 ప్లస్ వడ్డీ + ఇతర ఛార్జీలు | Rs.68,46,000.00 Rs.6,84,600.00 Rs.50,000.00 |

**ఇ-వేలం తేదీ: 20.04.2026 సమయం: మ.02:00 గం.ల నుండి సా.05:00 గం.ల వరకు 10 నిమిషాల ఆటో పొడిగింపుతో**

వేలం బ్యాంక్ యొక్క ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ https://baanknet.com (PSB అలయెన్స్ ప్రైవేట్ లిమిటెడ్) ద్వారా నిర్వహించబడుతుంది. బిడ్డర్ తన మొబైల్ నంబర్ మరియు ఇమెయిల్-ఐడిని ఉపయోగించి ఇ-వేలం ప్లాట్‌ఫామ్ https://baanknet.com/ లో నమోదు చేసుకోవలెను. ఇ-కెవైసీలో భాగంగా పత్రాలను సిస్టమ్ ధృవీకరిస్తుంది. ఆసక్తిగల బిడ్డర్లు/కొనుగోలుదారులు వేలం సమయానికి ముందు/ఆలోగా ఆన్‌లైన్ విధానము (అనగా NEFT/Transfer/UPI/నెట్ బ్యాంకింగ్) ఉపయోగించి బయానా మొత్తాన్ని అతని గ్లోబల్ ఇఎండి వాలెట్‌లో బదిలీ చేయవలెను. అతని వాలెట్‌లో తగినంత బయానా ఉన్న తర్వాత మాత్రమే, ఆసక్తిగల బిడ్డర్ ఇ-వేలం తేదీన బిడ్ చేయగలరు. బిడ్డర్ యొక్క గ్లోబల్ వాలెట్ బిడ్డింగ్ సమయంలో తగినంత బ్యాలెన్స్ (>=EMD amount) కలిగి ఉండవలెను. వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు www.centralbankofindia.co.in సెక్యూర్డ్ క్రెడిటర్ లేదా వేలం ప్లాట్‌ఫామ్ https://baanknet.com (PSB అలయెన్స్ ప్రైవేట్ లిమిటెడ్) ఇమెయిల్: support.baanknet@psballiance.com లో అందించిన లింక్‌ను రెఫర్ చేయగలరు. అమ్మకం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఆఫ్ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సూచించబడిన రూల్స్/ నిబంధనలకు లోబడి ఉండును.
అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు, ఆస్తులపై ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు. అయినప్పటికీ, కాగోరు బిడ్డర్లు వారి బిడ్‌ను దాఖలు చేసే ముందు వేలంలో ఉంచిన ఆస్తి/ఆస్తుల యొక్క టైటిల్, తాకట్టు రుణభారములు మరియు ఆస్తిని ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు సంబంధించి వారి స్వంత స్వతంత్ర విచారణలు చేసుకోవలెను. ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఏదైనా నిబద్ధతను లేదా ఏదైనా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు దానిని ఏర్పరుస్తుందని భావించబడదు. బ్యాంకుకు తెలిసిన లేదా తెలియని అన్ని ప్రస్తుత మరియు భవిష్యత్ తాకట్టు రుణభారాలతో ఆస్తి విక్రయించబడును. థర్డ్ పార్టీ క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ ఏ రూపములోను బాధ్యత వహించరు.

**SARFAESI చట్టం, 2002లోని రూల్ 8(6) & 6(2) క్రింద చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు నోటీసు**

రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు పైన పేర్కొన్న మొత్తాన్ని తాజా వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు ఇ-వేలం తేదీకి ముందు చెల్లించాలని ఇందుమూలంగా తెలియజేయబడుతున్నారు, విఫలమైనచో ఆస్తి వేలం వేయబడుతుంది/అమ్మబడుతుంది మరియు మిగిలిన బకాయిలు ఏవైనా ఉంటే, రుణగ్రహీత మరియు హామీదారు నుండి వడ్డీ మరియు ఖర్చుతో రాబట్టుకోబడును. సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బకాయిలను వసూలు చేయడానికి స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు బిడ్‌లో పాల్గొనవల్సినదిగా వారిని కూడా కోరుతున్నాము.

తేదీ: 09-03-2026 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ | సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా